01ATP25_01ATP25.qxd 25-04-2026 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 26 ఏప్రిల్ 2026 పేజీలు : 04

# నాలుగో సింహంలో ప్రకంపనలు

- హనీ కేసులో ఆరుగురు ఖాకీలు వీఆర్ కు
- ఆలయ కమిటీ నుండి అనంతకుమారి ఔట్
- దబ్బర రాజేష్ నాయుడు సస్పెండ్
- ముఠాపై ఫిర్యాదు చేసిన మరో బాధితుడు
- హనీ ట్రాప్ కు పొలిటికల్ పెయింట్
- ఆరోపణలతో వేడెక్కిన రాజకీయం




**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

అనంత వలపు వల కేసులో ప్రకంపనలు జరుగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ హనీ ట్రాప్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ నయా హనీ ట్రాప్ దందాలో ముఠా సభ్యులతో చేతులు కలిపిన పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంతో పోలీసు శాఖలో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ ముఠా సభ్యులతో ఇదివరకే ప్రత్యక్ష పరోక్ష సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు సీఐలపై ఉన్నతాధికారులు విఆర్ కు పంపుతూ అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి ఉత్తర్వులు జారీ చేసి చేయడం తెలిసిందే. ఎంతో క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖ ప్రతిష్టను దిగజారే విధంగా ప్రవర్తించిన తీరుపై పోలీసు ఉన్నతాధికారులు కన్నెర్ర చేశారు. ఇందులో భాగంగానే రాప్తాడు శ్రీహర్ష తో పాటు అనంతపురం సీఐ రాజేంద్రనాథ్ కర్నూలు డిఐజి కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇది కాస్త పోలీస్ శాఖలో దడ పుట్టిస్తున్నాయి. తాజాగా శనివారం మరో ఆరుగురు పోలీసులపై ఉక్కు పాదం మోపారు. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఓ ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, మరో ముగ్గురు కానిస్టేబుళ్లు, అలాగే ఇటుకులపల్లి పోలీస్ స్టేషన్లో పనిచేసే మరో కానిస్టేబుల్ ను విఆర్ కు పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఖాకి వర్గాల్లో రైళ్ల పరిగెత్తుతున్నాయి. ఇలా ఈ హనీ ట్రాప్ కేసు రోజుకో మలుపు తిరగడంతో పోలీసు ఉన్నతాధికారులు రేపు ఎవరిపై చర్యలు తీసుకుంటారోనని ముఠా సభ్యులతో చేతులు కలిపిన పోలీసులు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనంతపురం జిల్లాలో ఒకేసారి 8 మంది పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవడం హాట్ టాపిక్ గా మారింది. జిల్లావ్యాప్తంగా ఎక్కడ చూసినా హనీ ట్రాప్ కేసు విషయాలు చర్చకు దారితీస్తున్నాయి. ఈ వలపు వల కేసులో ఇప్పటికే హని ముఠాలో ఐదు మందిని అరెస్టు చేయడం జరిగింది. ఇందులో ప్రధాన సూత్రదారి పాత్ర పోషించిన అనంత కుమారికి ఆలయ కమిటీ నుండి శాశ్వతంగా తొలగించడం మరింతగా చర్చానీయంశం అయింది. అనంతపురం మొదటి రోడ్డు లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయంలో గత ఏడాది నిర్వహించిన ఆలయ కమిటీలో బిజెపి పార్టీకి చెందిన అనంత కుమారిని నియమించారు. అయితే గత కొంతకాలంగా జిల్లాలో మార్మోగుతున్న హనీ ట్రాప్ విషయం గురించి తెలుసుకున్న దేవాలయ కమిటీ చైర్మన్ నరేంద్ర చౌదరి, పాలకమండలి సభ్యులు ఆమెను పాలకమండలి కమిటీ సభ్యురాలు గా ఉండకుండా తొలగించారు. ఈమెరకు వారు శనివారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఇకపోతే హని ట్రాప్ ముసుగులో నిందితుడుగా ఉన్న అనంతపురం టిడిపి నాయకుడు దబ్బర రాజేష్ నాయుడుపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడంతో టిడిపి అధిష్టానం ఉద్వాసన పలికింది. టిడిపి నుండి దబ్బర రమేష్ నాయుడు ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై చర్చకు దారి తీసింది. తమ పార్టీ పరువును దిగజార్చి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాజేష్ పై టిడిపి వాటినుండి తొలగించేసింది. వలపు వలలో ఇరుక్కున్న మరో 62 ఏళ్ళ బాధితుడు ధైర్యంతో శనివారం ముందడుగు వేసినట్లు సమాచారం. తనకు జరిగిన అన్యాయంపై పోలీసుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో పోలీసు అధికారులు అతను ఇచ్చిన ఫిర్యాదు పై లోతుగా దర్యాప్తు చేపట్టారు. హనీ వ్యవహారం మరింతగా వేడెక్కింది. ఇలా రోజుకో మలుపుతో పూటకో ట్విస్ట్ తో అనంత అట్టుడుకుతోంది. ఇలా ప్రధాన పార్టీల నాయకులు ఆరోపణ ప్రత్యారోపణల నేపథ్యంలో హనీ ట్రాక్ కాస్త రాజకీయరంగు పులుముకుంది. ఎక్కడ చూసినా హనీ డ్రాప్ విషయంలో రాజకీయ పార్టీలు ఎంటర్ కావడంతో ఆరోపణలు ప్రత్యారోపణలపై ఒకరికొకరు దుమ్మెత్తి పోవడం ఉద్రిక్తతకు దారి చేసింది. ముఖ్యంగా రుద్రంపేట మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి విషయంలో అటు వైసీపీ ఇటు టిడిపి ద్వంద వైఖరిని అవలంబిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నరేంద్ర రెడ్డిని వైసీపీ నుండి ఎప్పుడో తొలగించామంటూ నగర మాజీ మేయర్ మహమ్మద్ వసీమ్, అనంతపురం నగర వైసిపి అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి ప్రకటించడం రాజకీయ దుమారాన్ని లేపింది. అలాగే ప్రస్తుత అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ గెలుపుకు సహకారం అందించిన నరేందర్ రెడ్డి టిడిపికి చెందిన వాడేనంటూ వైసీపీ నేతలు పేర్కొనడంతో పొలిటికల్ హీట్ ఎక్కింది. మరోవైపు అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించి నరేందర్ రెడ్డి వైసీపీ పార్టీ తరఫున ఉపసర్పంచిగా గెలుపొందాడని, ఇతను ముమ్మాటికి వైసిపి పార్టీకి చెందిన వాడేనంటూ ఆరోపణలు చేయడం రాజకీయ రంగంలో ప్రకంపనలు సృష్టించాయి. అసాంఘి కార్యక్రమాల్లో పాలుపంచుకున్న నిందితుణ్ణి పరస్పర ఆరోపణ నేపథ్యంలో రాజకీయ దుమారాన్ని రేకెత్తించాయి. ఏది ఏమైనా పొలిటికల్ హని ట్రాప్ కేసులో ఎంటర్ కావడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

# పల్లె ప్రజల దాహార్తి తీర్చండి

- ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెండి
- జడ్పీ సమావేశంలో గళమిప్పిన ప్రజా ప్రతినిధులు
- 193 చెరువులకు నీరందించడమే నా గోల్ : ఎమ్మెల్యే సింధూర రెడ్డి
- ప్రభుత్వ ఆసుపత్రులపై పర్యవేక్షణ చేపట్టండి : ఎమ్మెల్సీ శివరామ్
- సర్వ సభ్య సమావేశానికి హాజరైన ఒకే ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ




సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

గ్రామాలలో భూ గర్భ జలాలు అడుగంటి ప్రజలు తాగునీటికి ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి తాగునీటి సమస్య పరిష్కరించాలని జడ్పి సర్వ సభ్య సమావేశంలో జిల్లా ప్రజా ప్రతినిధులు గళమెత్తారు. జిల్లా పరిషత్ 16వ సర్వ సభ్య సమావేశం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సిందూరరెడ్డి, సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఇన్చార్జ్ సిఇఓ నాగరాజు నాయుడు, డిప్యూటీ సీఈఓ వెంకట సుబ్బయ్యతోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత వైద్య ఆరోగ్య శాఖపై చర్చలు ప్రారంభించగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు జిల్లాలోని పిహెచ్సిలలో ఆరోగ్య సేవల పట్ల జరుగుతున్న నిర్లక్ష్యంపై సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా 108 అంబులెన్స్ లు సరిగా నడవడం లేదని, ఆసుపత్రిలో మందుల కొరత ఉందని పిహెచ్సిలలో వైద్యుల కొరత ఉందని సభ దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులపై పర్యవేక్షణ చేపట్టాలని ఎమ్మెల్సీ శివరామిరెడ్డి అధికారులకు సూచించారు. అదే విధంగా ఆయా సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జడ్పి చైర్మన్ ఆదేశించారు. తాగునీటి సమస్యపై జరిగిన చర్చలో జిల్లాలో అనేక మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను జడ్పిటిసిలు, ఎంపిపిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించాలని ముక్తకంఠంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే సత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకాలతోపాటు ఇతరాత్ర తాగునీటి పథకాలకే జిల్లా పరిషత్ నుంచి అత్యధికంగా నిధులను కేటాయిస్తున్నామని అయితే యూజర్ చార్జీలు మాత్రం జిల్లా పరిషత్కు రావడం లేదని ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ వివరించారు. ఇదే సందర్భంలో పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులకు నీరందించే పథకం గత వైసిపి ప్రభుత్వంలో ప్రారంభించారని, దానిని పూర్తి చేస్తే తాగునీటి సమస్యతోపాటు భూ గర్భ జలాలు పెంపొందుతాయని నల్లమాడ జడ్పిటిసి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన పల్లె సింధూర రెడ్డి 193 చెరువులకు నీటిని అందించాలన్నది తన డ్రీమ్ ప్రాజెక్టు అని తప్పకుండా దానిని పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు. అదే విధంగా పేరూరు ప్రాజెక్టుకు నీటిని అందించాలని ఆ ప్రాంత జడ్పిటిసిలు సభ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయ రంగంపై జరిగిన చర్చలో ముందస్తుగా విత్తనాలను పంపిణీ చేయాలని, ఆధునిక యంత్రాలను సమకూర్చాలని పలువురు ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అయితే జిల్లా సమస్యల పరిష్కార వేదికగా జడ్పి సర్వ సభ్య సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మినహా జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు ఎవరూ రాకపోవడం ప్రజల సమస్యల పట్ల వారికున్న నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు

# టోల్ ప్లాజా సిబ్బందిపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే వర్గీయులు దాడి

- ఎమ్మెల్యే అయితే వెహికల్ వెంటనే పంపాలా అంటూ రెచ్చగొట్టారు అంటున్న ఎమ్మెల్యే వర్గీయులు
- సోషల్ మీడియాలో సీసీ పుటేజులు వైరల్ - మాపై దాడి జరగలేదంటున్న టోల్ ప్లాజా మేనేజర్ రవి




టోల్ ప్లాజా వద్ద దృశ్యాలు



**అనంతపురం, ఏప్రిల్ 25, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు వర్గీయులు శనివారం టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి విషయం వివాదంగా మారింది. ఎమ్మెల్యే వర్గీయులు అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం గండ బోయినపల్లి టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి చేసినట్లు కొన్ని సీసీ ఫుటేజ్ లు సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టాయి. టోల్ ప్లాజా మేనేజర్ రవి, అక్కడ పనిచేసే శ్రీలతపై దాడి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీసీ ఫుటేజ్ లో కూడా టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి చేస్తున్నట్లు కనిపిస్తోంది.. అయితే టోల్ ప్లాజా మేనేజర్ రవి మాత్రం తమపై ఎవరు మ్యాన్ హ్యాండ్లింగ్ చేయలేదని, ఎమ్మెల్యే వెహికల్ కూడా పంపరా అంటూ గొడవ పడినారని చెబుతున్నారు. పోలీసులు కూడా తమను పిలిస్తే సంఘటన వివరాలు వివరించినట్లు చెబుతున్నారు.




ఎమ్మెల్యే మద్దతుదారులు టోల్ ప్లాజా సిబ్బందిపై దాడి ఎందుకు చేశారు ? దానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.. ఎమ్మెల్యే సురేంద్రబాబు తన మద్దతు దారులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణం అయ్యారు. నాలుగైదు కార్లలో ఎమ్మెల్యే తన మద్దతు దారులతో కలిసి తిరుమల వెళ్లి వచ్చే సమయంలో ఈ సంఘటనని జరిగినట్లు తెలియ వచ్చింది.. ఎమ్మెల్యే కారుకు ముందుగా రెండు మూడు కార్లు ఉన్నాయని, ముందరున్న కార్లకు టోల్ ప్లాజా వద్ద బిల్ ఇచ్చేందుకు కొంత లేట్ అయిందని దీంతో వివాదం జరిగిందని టోల్ ప్లాజా సిబ్బంది చెబుతున్నారు. ఎమ్మెల్యే కారులో ఉన్నాడు త్వరగా వెళ్లాలి అని టోల్ ప్లాజా సిబ్బందికి చెప్పినా ఎమ్మెల్యే ఉంటే ఏమి కొద్దిగా ఆగండి అంటూ టోల్ ఫ్రీ సిబ్బంది నిర్లక్ష్యంగా మాట్లాడాలని, అందుకు వాదులాడాల్సి వచ్చిందని ఎమ్మెల్యే మద్దతుదారులు చెప్తున్నారు.. ఇదే సమయంలో టోల్ ప్లాజా మహిళా సిబ్బందిపై, ఇతర టోల్ ప్లాజా ఇతర సిబ్బందిపై ఎమ్మెల్యే మద్దతు దారుల దాడి వివాదంగా మారింది. సీసీ ఫుటేజ్లు లీక్ కావడం, అవి సోషల్ మీడియాలో వైరల్ కావడం విమర్శలకు తావిస్తోంది.

# త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**శ్రీ సత్య సాయి జిల్లా, ఏప్రిల్ 25, ప్రభాతవార్త ప్రతినిధి**

వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ లోని మినీ కన్ఫారెన్స్ హాలు నందు శ్రీ సత్యసాయి జిల్లాలోని మున్సిపాలిటీలు నగర పంచాయతీల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పారిశుధ్యం, పౌర సేవలపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 6 నియోజకవర్గాల్లో మొత్తం రూ. 760.59 కోట్ల వ్యయంతో మంచినీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ పనులు జరుగుతుండగా, పుట్టపర్తి నియోజకవర్గం రూ. 139.56 కోట్లు, ధర్మవరం రూ. 74.68 కోట్లు, కదిరి నియోజకవర్గం రూ. 54.95 కోట్లు, పెనుగొండ నియోజకవర్గం రూ.103.67 కోట్లు మడకసిర నియోజకవర్గం రూ. 122.57 కోట్లు, హిందూపురం రూ. 265.16 కోట్లు నియోజకవర్గాల్లో భారీ పనులు సాగుతున్నాయన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్ ను మెరుగుపరచడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. పుట్టపర్తిలో 7,280 మార్కులు, ధర్మవరంలో 8,522 మార్కులు లక్ష్యంగా నిర్దేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వార్డుల సంఖ్యను పెంచడం జరిగింది. ధర్మవరం: 40 నుండి 48 వార్డులకు, పుట్టపర్తి 20 నుండి 28 వార్డులకు,పెనుకొండ: 20 నుండి 23 వార్డులకు పెంచుతూ మే 30న తుది నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. వేసవి దృష్ట్యా అమృత్ 1.0 2.0 పనులను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మురుగునీటి కాల్వల పూడికతీత పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టాలన్నారు. పట్టణాల్లోని ప్రధాన చెరువుల, ఎనుములపల్లి, సాహెబ్ చెరువు, ఘనసముద్రం పునరుద్ధరణ పనులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఏపీ సీఎంఎంఎస్ యాప్ ద్వారా ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్లు, మెప్మా పిడి నాగరాజు,జిఎస్డబ్ల్యూఎస్ అధికారి శ్రీ లక్ష్మి,సిబ్బంది పాల్గొన్నారు.

# మీరు రిటైర్ అయ్యేంత వరకు తీర్పు ఇవ్వద్దు

- ఓ కేసు విషయంలో అడ్వకేట్ హరినాథ్ రెడ్డి ఆర్డీవో కేశవ నాయుడుపై పిటిషన్
- పిటిషన్ ఇచ్చిన నేను తీర్పు ఇచ్చేదేనంటూ ఆర్డీవో కేశవ నాయుడు.. జడ్జిమెంట్ రిజర్వ్

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో**

గత కొన్ని రోజులుగా తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న అనంతపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) కేశవనాయుడుపై అనంతపురం న్యాయవాది ఆర్.హరినాథ్ రెడ్డి ఇచ్చిన పిటిషన్ జిల్లాలో చర్చనీయంశంగా మారింది.

ఇటీవల ఆర్.సి.నంబర్ 1781/2025 డి2(బి) కేసులో నల్లాని కేశవయ్యకు సంబంధించిన భూమి వివాదంపై ఇచ్చిన ఉత్తర్వులో, తమ తరఫున సమర్పించిన వ్రాతపూర్వక వాదనలు, సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకోలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసులో మాలిశెట్టి ప్రసాద్ అప్పీలుదారు కాగా, పల్లె ప్రభాకర్ రెడ్డి ప్రతివాదిగా ఉన్నారు. ఈ కేసులో ప్రతివాది తరఫున దాఖలు చేసిన మెమోలో ఆర్డీవోపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆర్డిఓ కేశవ నాయుడుపై తమకు నమ్మకం లేదని, నిష్పక్షపాత నిర్ణయం వస్తుందనే విశ్వాసం కోల్పోయామని లాయర్ హరినాథ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మీరు రిటైర్ అయ్యేంతవరకు తీర్పు ఇవ్వద్దని ఆయన కేశవ నాయుడుకే పిటిషన్ సమర్పించారు. అయితే వ్రాతపూర్వకంగా పిటిషన్ దాఖలు చేసినప్పటికీ సంబంధిత కేసులో తీర్పు చెబుతానంటూ ఆర్డర్ను రిజర్వ్ చేశారు ఆర్డీవో కేశవ నాయుడు. ప్రస్తుతం ఈ సంఘటన జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీనిపై న్యాయవాది హరినాథ్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక అధికారిపై నమ్మకం లేదని పిటిషన్ ఇచ్చిన తర్వాత ఆయన తీర్పు ఇవ్వకూడదని అని కేశవనాయుడు తీర్పు రిజర్వ్ చేయడం చూస్తుంటే ఆయన ఉద్దేశం ఏంటి అన్నది స్పష్టంగా అర్థం అవుతుందని న్యాయవాది హరినాథ్ రెడ్డి అన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


## రూరల్ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదు

## చెరువు జాగాలో మట్టి వేస్తే చర్యలు తప్పవ్...!


4>>

# లక్ష్మీనరసింహుని పాద పావనం పెన్నహోబిళం..!!

- 28 నుంచి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు - మే 4న గరుడ వాహనోత్సవం, శ్రీవారి 'కళ్యాణోత్సవం'
- 6న లక్ష్మీనారసింహస్వామి బ్రహ్మ రథోత్సవం - విస్తృతంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు



పెన్నహోబిళంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం



లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్, ఉద్దలక్ష్మి అమ్మవారి మూలవిరాట్

**ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్స వాలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి ఈనెల 28వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం మే 9వ తేది శనివారం వరకు ఉత్సవాలు జరుగనున్నాయి. 28న ద్వాదశి మంగళవారం మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామం నుండి శ్రీవారి ఉత్సవమూర్తులను పెన్నహోబిళం తీసుకురావడంతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. 29న త్రయోదశి బుధవారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి ప్రాకారోత్సవం జరుగనుంది. 30న చతుర్ధశి గురువారం ఉదయం సింహ వాహనోత్సవం, సాయంత్రం చంద్రప్రభ వాహనోత్సవం, మే 1న పౌర్ణమి శుక్రవారం ఉదయం గోవాహనోత్సవం, సాయంత్రం శేషవాహనోత్సవం, 2న పాడ్యమి శనివారం సాయంత్రం హంసవాహనోత్సవం, 3న విదియ ఆదివారం సాయంత్రం హనుమంత వాహనోత్సవం జరుగనుంది. 4న తదియ సోమవారం సాయంత్రం గరుడ వాహనోత్సవం, అనంతరం రాత్రి 8 గంటలకు కళ్యాణోత్సవం జరుగనుంది. 5న చవితి మంగళవారం ఉదయం సూర్యప్రభ, సాయంత్రం ఐరావత వాహనోత్సవాలు జరుగనున్నాయి. 6న పంచమి బుధవారం ఉదయం 9 నుంచి 10 గంటల మధ్య మడుగుతేరు, సాయంత్రం 4 గంటలకు బ్రహ్మ రథోత్సవం జరుగనుంది. 7న షష్టి గురువారం సాయంత్రం అశ్వవా హనం, 8న సప్తమి శుక్రవారం సాయంత్రం ధ్వజా అవరోహణం, రాత్రి శయనోత్సవం, 9న అష్టమి శనివారం ఉత్సవ విగ్రహాలు పెన్నహోబిళం నుండి ఆమిద్యాలకు తరలి వెళుతాయని దీంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

**ఆలయ సంక్షిప్త చరిత్ర:**

అనంతపురం-ఉరవకొండ ప్రధాన రహదారికి ప్రక్కన పెన్నానదికి 3 కిలోమీటర్ల దూరమునవున్న గిరిపై పెన్నహోబిళ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెలిసింది. ఈ గిరిపై పూర్వము ఉద్దాలక మహర్షి తపస్సు గావించినట్లు చరిత్రక ఆధారాలు చెబుతున్నాయి. ఈ గిరికి క్రింది భాగాన తూర్పుదిశకు గొల్లపల్లి అనే గ్రామం ఉండేదని ఈ గ్రామములో ఒకగోవు ప్రతిదినం బిలమువద్ద క్షీరము ఇచ్చేదని గోవు యజమాని తనగోవు పొదుగులో పాలు లేకుండుట గమనించి కలత చెందగా లక్ష్మీనరసింహస్వామి ఆయనకు అగుపించి నేను నీ గోక్షీరమును సేవించుచున్నానని చెప్పగా గోయజమాని సంతోషభరితుడై బిలప్రాంతము శోధించగా బిలముపై భాగమున స్వామివారి పాదముద్రికగల శిలాఫలకము, క్రింది భాగమున నైరుతి దిశన లక్ష్మీదేవి అమ్మవారి శిల అగుపించిందని కదజనం. గొల్లపల్లి వాసులు శ్రీవారికి, అమ్మవారికి చిన్న ఆలయాలు నిర్మించి పూజలు నిర్వహిస్తుండగా విజయనగర సామ్రాజ్యాధీశుడైన సదాశివరాయలువారు విజయనగరం నుండి పెనుగొండ దుర్గమునకు పయనించుచూ ఈ క్షేత్రములో మజలీ గాలించాడట. సదాశివరాయలువారికి స్వామివారు స్వప్నములో కనిపించి తన జైత్రయాత్ర దిగ్విజయమవుతుందని ఆశీర్వదించినట్లు చెబుతారు. సదాశివరాయలువారు తన జైత్రయాత్రను ముగించుకొని తిరుగు ప్రయాణంలో స్వామివారిని దర్శించి స్వామివారికి, లక్ష్మీదేవి అమ్మవారికి ఆలయములు నిర్మించవలసినదిగా తన ఉదిరిపికొండ ప్రాంత ప్రతినిధికి



విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ రేగటి నాగరాజు, ఈఓ సాకే రమేష్‌బాబు

# అంజనీపుత్ర వీరాంజనేయ మము కాపాడుమా

డి.హిరెహాళ్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త



జై భజరంగబలి నమో ఆంజనయ అంజనీపుత్ర పాహిమాం జై రామదూత అంజనీపుత్ర వీరాంజనేయ మము కాపాడుము అంటూ భక్తుల నోట ఆంజనేయ స్వామి నామస్మరణం మారు మోగింది. శనివారం డి.హిరెహాళ్ మండలం మురడి గ్రామంలో భక్తులు మూలవిరాట్ ఆంజనేయ స్వామి దర్శనార్థమై తరలి వచ్చి స్వామివారి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు రామాంజ నేయులు, పవన్ కుమార్‌ల ఆధ్వర్యంలో మూలవిరాట్ ఆంజనేయస్వామి విగ్రహమును వేకువ జామునే శుభ్రపరచి ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముందుగా స్వామివారికి సుప్రభాతసేవతో పూజలుప్రారంభించి పంచామృ తాభిషేకం, ఆకు పూజ, బంగారు కలశాలంకరణ, విశేషపుష్పాలంకరణ, స్వామివారికి మహా నివేదన, తదితర ఆర్జిత సేవలు పూజలతో పాటు కుంకుమార్చన లాంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం గావించారు. ఆంజనేయస్వామి ని దర్శించుకునేందుకు ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలతో పాటు మండలంకు సరిహద్దున ఉన్న పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలోని బళ్లారి, చిత్రదుర్గ, కొప్పళ తదితర జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కుబడులు తీర్చుకొని స్వామివారి సేవలో తరించారు. స్వామి వారి దర్శనార్థమై వచ్చిసిన భక్తులకు ఆలయ ఈవో నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ మాజీ ధర్మకర్త వెంకటరెడ్డి, ఎంపీటీసీ గంగాధర, స్వామి వారి భక్తమండలి సభ్యులు సౌకర్యాలు కల్పించారు.

# జీడిపల్లి రిజర్వాయర్ నీటిలో మునిగి బాలుడు మృతి

బెలుగుప్ప, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మృతి చెందిన బాలుడు

మండల పరిధిలోని జీడిపల్లి రిజర్వాయర్ కోరంపల్లి పంప్ హౌస్ దగ్గర సరదాగా నీటిలో ఈతకు వెళ్లి విజయ్ అనే బాలుడు 11 సంవత్సరాలు నీటిలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు జీడిపల్లి గ్రామానికి చెందిన హరిజన వెంకటేశులు అనంతపురంలో ఒక అపార్ట్మెంట్ భవనానికి సంబంధించి వాచ్మెన్ ఉద్యోగం చేస్తున్నారు. ఇతని కొడుకు హరిజన విజయ్ ఏడవ తరగతి అనంతపురంలోనే చదువుతున్నారు. ఎండాకాలం సెలవులను పురస్కరించుకొని అక్కడ తన ముగ్గురు స్నేహితులను మరియు కూతురు కలిసి జీడిపల్లి డ్యాం చూసిరావడానికి శనివారం అనంతపురం నుండి ఆ మహిళ కారులో బయలుదేరి కోనం పల్లి దగ్గర ఉన్న పంప్ హౌస్ వద్దకు చేరుకున్నారు . అక్కడ చేరుకోగానే కాలువ వద్ద ఉన్న నీటిని చూసి అందులోకి ఆత్రంగా ముగ్గురు స్నేహితులు దిగగా ,హరిజన విజయ్ కాలువ లోతు ఎక్కువగా ఉండి నీరు కూడా ఎక్కువగా ఉన్నచోటకు వెళ్ళిపోవడంతో ఆ నీటిలో ఊపిరాడక చెందాడు .ఒడ్డున ఉన్న మిగితా స్నేహితులు పరిగెత్తుకుంటూ బయటపడి కొంచెం దూరంలో ఉన్న ఆ మహిళకు తెలవడంతో ఆమె కేకలు వేసి స్థానికుల సహాయంతో అప్పటికే కాలువలో మృతిచెందిన విజయ్ ను ఒడ్డుకు చేర్చారు బంధువులకు చేరుకొని మృతి చెందిన విజయ్ ని చూసి బోరన విలువహించారు మృతుడు తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శివ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



మలేరియా పై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా వ్యాధిపై సమావేశం జరిగినది. ఈ 2026 సంవత్సరమునకు ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం తప్పకుండా సాధించాలి అనే ఈ సంవత్సరపు నినాదంతో ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించడం జరిగినది. మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరా న్న జీవి వల్ల ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుందని ఈ వ్యాధి ముఖ్యలక్షణం చలి వణుకు, వొళ్ళునొప్పులతో కూడిన విపరీతమైన జ్వరంతో రోజు మార్చి రోజు వస్తూ చెమట పట్టి జ్వరం తగ్గుతుందని తెలుపుతూ ఈ వ్యాధిని రక్తపూత పరీక్షలేదా ఆర్‌డిటి కిట్‌ద్వారానిర్ధారించి చికిత్స తీసుకుంటే పూర్తిగా తగ్గుతుందని తెలిపారు.ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించి ఇంటి లోపల,బయట నీరు నిల్వఉన్న తొట్టెలు పాత్రలు మూసి ఉంచవలెనని వారానికి ఒకసారి పాతనీరు తొలగించి కొత్తనీరు నింపవలెనని ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సాయంత్రం 5 నుండి 6 లోపల కిటికీ తలుపులు మూసి ఉంచడం ద్వారా దోమలను అరికట్టవచ్చని అలాగే దోమతెరలు తప్పక వాడవలనని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాణి ఎస్తేర్ పి హెచ్ ఎన్ బయమ్మ, సూపర్వైజర్ రామలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు జాన్సన్ ప్రతాపరెడ్డి నారాయణ ఆనంద్ ల్యాబ్ టెక్నీషియన్ పవన్ ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# లక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

**- భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసిన ఆలయ కమిటీ**

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల లక్ష్మి వెంకటేశ్వరస్వామి సహిత పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు సాయిక్రిష్ణ లక్ష్మి వెంకటేశ్వరస్వామి, పంచాముఖ ఆంజినేయస్వామి మూలవిరాట్‌లకు ప్రాతఃకాలంలో అభిషేకాల అనంతరం అలంకరణ, పూజలు, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివార్లన దర్శించుకోగా ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు ప్రతాప్, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాకు అవకాశం కల్పించండి



హమలీ పని కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తులు అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

కంబదూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త

కంబదూరు పౌరసరఫరాల గిడ్డంగిలో నూతన హమాలీల ఎంపికపై శనివారం ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. గిడ్డంగిలో మొత్తం 12 మంది హమాలీలు అవసరం ఉండగా ప్రస్తుతం కేవలం 7 మంది మాత్రమే పనిచేస్తున్నారని హమాలీ పని కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అదనంగా 5 మంది కొత్తగా హమాలీలుగా పనిచేయడానికి దరఖాస్తు చేసుకున్నారు.తమకు కూడా ఉపాధి అవకాశాన్ని కల్పించాలని, ఖాళీలు ఉన్న నేపథ్యంలో న్యాయం చేయాలని నూతన అభ్యర్థులు కోరుతున్నారు. ఇప్పటికే అన్ని పత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించామని వారు మీడియాకు తెలిపారు. సివిల్ సప్లై అధికారులను కలిసి తమ సమస్యను వివరించిన వారు, పారదర్శకంగా ఎంపిక చేసి అందరికీ సమాన అవకాశం ఇవ్వాలని విన్నవించారు.ఇదిలా ఉండగా, గిడ్డంగిలో పని భారం పెరుగుతున్న నేపథ్యంలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని స్థానికులు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని న్యాయం చేయాలని హమాలీ పని కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న సభ్యులు కోరుతున్నారు.

# చదువుకునే తపన పట్టుదల ఉంటే గొప్ప వాళ్ళు అవుతారు..

**కొత్తచెరువు శ్రీ చైతన్య బ్రాంచ్ నందు ఘనంగా యాన్యువల్ ఫెస్ట్ సెలబ్రేషన్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి , ఏజీఎం సుబ్బారెడ్డి**



శ్రీ చైతన్య స్కూల్ నందు యాన్యువల్ డే సందర్భంగా మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు ఏప్రిల్ 25 ప్రభాత వార్త

విద్యార్థులలో చదువుకునే తపన ఆలోచన పట్టుదల ఎవరికైతే ఉంటాదో వారు కచ్చితంగా గొప్పవాళ్లు అవుతారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం కేంద్రంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు. యాన్యువల్ ఫెస్ట్ సెలబ్రేషన్ కార్యక్రమం ను ప్రిన్సిపల్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం శ్రీ చైతన్య బ్రాంచ్ ప్రిన్సిపాల్ టిడిపి నేత సలక్క గారి శ్రీనివాసులు ,శ్రీ విద్యా స్కూల్ అధినేత సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో విద్య ఒక ఆయుధం , ఏ విద్యార్థి అయితే క్రమశిక్షణతో చదువుకుంటారో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు ఉపాధ్యాయులను తల్లిదండ్రులను గౌరవించాలి శ్రీరాముని రాము బాణం కన్నా, శ్రీకృష్ణుని సుదర్శన చక్రం కన్నా ఈశ్వరుని పాశుపతాస్త్రం కన్నా ఎడ్యుకేషన్ ,నాలెడ్జ్ ,టెక్నాలజీ ఎంతో ముఖ్యమైనవి అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదవండి తల్లిదండ్రులకు గురువులకు మీరు విద్య అభ్యసించిన పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత స్వర్గీయ డాక్టర్ బి.ఎస్.రావు కలలను సాకారం చేద్దాం అనతి కాలంలోనే ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ చైతన్య బ్రాంచ్ లు ఎక్కువ ఏర్పాటు చేసి అనేకమంది విద్యార్థులను అత్యున్నత శిఖరాలకు చేరుస్తున్నామన్నారు. ఈ బ్రాంచ్లో విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో కూడా రాణిస్తున్నారు ప్రత్యేకంగా కొత్తచెరువు బ్రాంచ్ ప్రిన్సిపాల్, యాజమాన్యం అందరిని అభినందించారు అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి పూలమాలలు వేసి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్‌లో క్రమశిక్షణ చర్యలు

**- ఎం. పెద్దిరాజు సస్పెండ్**

**-తాడిపత్రి ఎంఎస్పీ నాయకుడిపై వేటు వేసిన జాతీయ కమిటీ**

**-ఎంపి పుల్లయ్యను ఉద్యమ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని ఆదేశం**

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గ ఎంఎస్పీ నాయకుడు ఎం.పెద్దిరాజు మాదిగపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఎంఆర్‌పిఎస్ ఉద్యమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ ప్రకటించారు. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పెద్దిరాజు ఫోటో లేకపోవడంతో వాటిని తొలగించినట్లు నిజ నిర్ధారణ బృందం విచారణలో తేలిందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. సంఘం ప్రతిష్టకు, క్రమశిక్షణకు భంగం కలిగించేలా అహంకారపూరితంగా వ్యవహరించడం, సంఘం విధి విధానాలకు విరుద్ధంగా ఉన్నందున తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎంఆర్‌పిఎస్ ప్రోటోకాల్‌కు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఎంపి పుల్లయ్య మాదిగను ఉద్యమ కార్యక్రమాల నుంచి దూరంగా పెట్టాలని ఆదేశించారు. ఈ వివాదం నేపథ్యంలో తాడిపత్రిలో మాదిగ మహిళా సంఘాన్ని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ కాలంలో వీరు ఎంఆర్‌పిఎస్ కార్యకలాపాల్లో పాల్గొనరాదని, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, రాజకీయ పార్టీల వద్ద ఎంఆర్‌పిఎస్ పేరును, మంద కృష్ణ మాదిగ పేరును వాడరాదని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే శాశ్వతంగా ఉద్యమానికి దూరం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ ప్రకటనపై దుడ్డు రామకృష్ణ మాదిగ, రుద్రరాజు సురేష్ మాదిగ, నొట్ట నరేందర్ మాదిగ, డాక్టర్ వై.కె. విశ్వనాథ్ మాదిగ, డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ సంతకాలు చేశారు.

# రక్షకభటులకు టోపీలు అందజేత

**- బోడాయిపల్లికి చెందిన పివి శివారెడ్డి వితరణ**



టోపీలు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రక్షకభటులకు బోడాయిపల్లి గ్రామానికి చెందిన పివి శివారెడ్డి శనివారం టోపీలను అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఎండను లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం రాత్రింబవళ్ల విధులు నిర్వహించే పోలీసుల సేవలు వెలకట్టలేనివన్నారు. వేసవిలో వారికి కాస్త ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ టోపీలు అందజేయడం జరిగిందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అండగా ఉండడం మన బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా శివారెడ్డిని పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక



ఫిర్యాదు చేస్తున్న ప్రజలు

హిందూపురం ఏప్రిల్ 25 ప్రభాతవార్త

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ హాజరయ్యారు. మొత్తం 49 అర్జీలు రాగా కొత్త పెన్షన్ల కోసం 10, ఆస్తి పన్నులు పునః సమీక్ష చేయాలని 8 పిటిషన్లు వచ్చాయి. ముదిరెడ్డిపల్లికి చెందిన 82 ఏళ్ల నాగరత్నయ్య అనే వృద్ధుడు ఆస్తి పన్ను ఎక్కువగా వచ్చిందని పిటిషన్ ఇవ్వగా కమిషనర్ తో శ్రీనివాసరావు చర్చించి అప్పటికప్పుడు దానిని తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. శానిటేషన్ 11, టౌన్ ప్లానింగ్ 5, ఇంటి స్థలాల కోసం 4, ఇతర సంక్షేమ పథకాలకు 4 అర్జీలు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, దుర్గా నవీన్, ఆనంద్, భార్గవ్, ఆమీన్, మున్సిపల్ వివిధ విభాగాలకు సంబంధించిన వారు హాజరయ్యారు.

# మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ

**చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి : డి.ఎస్.పి రవిబాబు**

కనేకల్లు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డి.ఎస్.పి రవిబాబు

మహిళలు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని చట్టాలపై మహిళలకు అవగాహన కలిగి ఉండాలని కళ్యాణ్ దుర్గం డిఎస్పి రవిబాబు మహిళలకు సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ కనేకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కనేకల్లు పట్టణంలోని శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి ఫంక్షన్ హాలులో శనివారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ అధికారులు, అలాగే మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన చట్టాలపై స్పష్టమైన అవగాహన కల్పించి వారికి చైతన్యం తీసుకురావడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.ఈ సందర్భంగా స్త్రీరక్ష పోర్టల్, శక్తి టీమ్, అత్యవసర సేవల వినియోగంపై మహిళలకు సమగ్రంగా వివరించారు. మహిళలపై జరిగే నేరాలను ముందస్తుగా నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.గృహహింస, వేధింపులు, సైబర్ మోసాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై అధికారులు విపులంగా చర్చించి అవగాహన కల్పించారు.మహిళల సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన స్త్రీరక్ష పోర్టల్ ద్వారా ఇంటి నుంచే తమ సమస్యలను జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా శక్తి యాప్, శక్తి టీమ్ సేవలు, మహిళల కోసం అందుబాటులో ఉన్న హెల్ప్‌లైన్ నంబర్లు, పోలీస్ స్టేషన్‌లో అందించే సేవల గురించి వివరించారు.ఎలాంటి సమస్యలు ఎదురైనా మహిళలు భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని, చట్టం వారికి సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని అధికారులు భరోసా ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళల్లో ధైర్యం, స్వీయరక్షణ భావన పెంపొందించడం పోలీస్ శాఖ ముఖ్యలక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు హాజరై పోలీస్ శాఖ అందించిన సూచనలను ఆసక్తిగా స్వీకరించారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని సురక్షిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా పోలీస్ శాఖ మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలనీ లేదా డయల్ 100/112కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కనేకల్లు ఎస్సై నాగ మధు బొమ్మనల్ ఎస్సై నబి రసూల్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వన్నా రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ అనంతరాజు చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ అంగన్వాడి వర్కర్స్ మహిళలు ఆశ వర్కర్ మహిళలు ఇతర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మలేరియా దినోత్సవం పై ర్యాలీ

కనగానపల్లి ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భం గా శనివారం హెల్త్ ఎం పి హెచ్ ఈ ఓ మనోహర్ బాబు ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ బాబు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మురుగునీరు నిలవకుండా చూడాలని దోమతెరలు వాడాలని మలేరియా వ్యాధి వచ్చినట్లయితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అంజలి, హెల్త్ అసిస్టెంట్ వాసు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రైల్వే భద్రత అధికారుల సరిహద్దు సమన్వయ సమావేశం..



రైల్వే అధికారుల సరిహద్దు సమన్వయ సమావేశం లో పాల్గొన్న అధికారులు..

గుంతకల్ రైల్వే ఏప్రిల్ 25 ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్ విఐపి లౌంజ్‌లో సరిహద్దుసమన్వయ సమావేశం నిర్వహించారు. డిఎస్ఆర్‌పి /గుంతకల్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీస్ అండ్ ఎక్సైజ్ ఆపరేటింగ్ ,కమర్షియల్ విభాగాల అధికారులతో సరిహద్దు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ప్రధానంగా అంశాలపై చర్చ నిర్వహించారు. ముఖ్యంగా రైలులో నేరాల సమన్వయం మరణ కేసుల దర్యాప్తులో సమన్వయం వర్కింగ్ కోచ్ టీటీడీలతో సమన్వయం మరిన్ని ఎన్నో అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో అధికారులు కె. శ్రీనివాస చారి, ఎం. జనార్ధన్ చౌదరి, ఎ. విజయ రాజు, జి.ఎస్. కిషోర్ కుమార్, సిటిటిఐ /కమర్షియల్ ఎస్.ఎ. సుభాయ్, /కమర్షియల్/ ఎం. హున్నూర్ వాలి, ఎక్సైజ్ వినోద్ రాజ్, ఎక్సైజ్ జి. శివసాగర్, ఎక్సైజ్, ఆర్. కళ్యాణ్, బోయ కుమార్, రవి ప్రకాశ్, కె. అజయ్ కుమార్, పి.ఆర్. ఆనందప్ప, సాయి కుమార్, సాయి కుమారి, బి. రాజశేఖర్, అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్నహోబిళంలో వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

**-భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన క్షేత్రం**

ఉరవకొండ, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవ దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీవారి ప్రాకారోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ నవమి శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకె రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహా స్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చి మేళతాళాల నడుమ పల్లకీ ఉత్సవం నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలలు, కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున క్షేత్రానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురువుకు ఘన సన్మానం

**- అన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.10 వేల విరాళం**

లేపాక్షి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



గురువును సన్మానిస్తున్న దృశ్యం

గురువు పట్ల శిష్యులు తమ కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. మండల కేంద్రం లోని ఓరియంటల్ ఉన్నత పాఠశాల రిటైర్డ్ సంస్కృత ఉపాధ్యాయుడు వేదగిరిని శనివారం స్థానిక వీరభద్ర అన్న ప్రసాద సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గతంలో ఆయన వద్ద విద్యను అభ్యసించిన పలువురు పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చి తమ గురువును శాలువాతో సత్కరించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా వేదగిరి భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన మాట్లాడుతూ “దశాబ్దాల పాటు నేను విద్యాబోధన చేసిన ఓరియంటల్ పాఠశాల ప్రాంగణంలో నేడు అన్నదాన కార్యక్రమం జరగడం, అదే చోట శిష్యులు నన్ను గౌరవించడం మర్చిపోలేని అనుభూతి” అని ఆనందం వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమం అనంతరం వేదగిరి తన ఉదారతను చాటుకున్నారు. సామాజిక సేవలో భాగంగా అన్న ప్రసాద వితరణ కోసం వీరభద్ర ట్రస్ట్ నిర్వాహకులకు 10 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రాంప్రసాద్, అంజనరెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, వెచ్చం సుబ్బప్ప, హనుమంతుతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయంలో భక్తులకు “చల్లని” ఊరట

**- పాదాలు కాలకుండా మ్యాట్లు ఏర్పాటు చేసిన ఈఓ**

లేపాక్షి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త



ఆలయ ప్రధాన నడక దారిలో ఏర్పాటు చేసిన కూలింగ్ మ్యాట్లు

చారిత్రాత్మక పుణ్యక్షేత్రమైన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహమూర్తి శనివారం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. వేసవి తీవ్రత దృష్ట్యా ఆలయ ప్రాంగణంలోని రాతి బండలు విపరీతంగా వేడెక్కుతుండటంతో దర్శనానికి వచ్చే భక్తులు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల కష్టాలను గమనించిన ఈఓ దేవాదాయ శాఖ తరపున ఆలయ ప్రధాన నడక దారిలో కూలింగ్ మ్యాట్లను ఏర్పాటు చేయించారు. భక్తులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో ఈ మ్యాట్లు వేయడం వల్ల ఎండ వేడి నుంచి ఉపశమనం లభిస్తుందని ఆయన తెలిపారు. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ చర్య పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అనంత హనీ ట్రాప్‌లో.... ఎవరు ఉన్నా శిక్షించండి

**-రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోండి.**

**..అమాయకులు బలిపశువులు కారాదు**

**-నిందితులను తక్షణం అదుపులోకి తీసుకోండి...దోషులకు కఠినంగా శిక్షించండి**

**-ఉమ్మడి అనంత జిల్లా జెడ్పి సమావేశంలో గళమెత్తిన వైసిపి సీనియర్ నేత, గోరంట్ల జెడ్పిటిసి జయరాంనాయక్**



జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి

గోరంట్ల, ఏప్రిల్ 25 ప్రభాతవార్త

అనంతపురం నగర కేంద్రంగా జరిగిన హనీ ట్రాప్ కేసు ఉభయ తెలుగురాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఈ కేసుకు రాజకీయరంగు పులమడం మంచిదికాదని గోరంట్ల జెడ్పిటిసి పాలే జయరాంనాయక్ అన్నారు. శనివారం ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. సభ్య సమాజానికి సిగ్గుచేటుగా ఈ సంఘటన జరగడం బాధాకరమన్నారు. దిగ్భ్రాంతి కరమైన ఈ సంఘటనకు కొందరు రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి దురాలోచనను ఖండిస్తున్నామన్నారు. ప్రజల మాన ప్రాణాలు, ఆస్తుల రక్షణకు భరోసా ఇవ్వాల్సిన పోలీస్ అధికారులు కూడా ఇలాంటి అనాగరిక సంఘటనలో భాగస్వాములు కావడం క్షమించరాని నేరమన్నారు. దారుణమైన ఈ పరిణామాలపై పోలీస్ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించాలని, రాజకీయాలకు అతీతంగా నిందితులను అదుపులోకి తీసుకోని చట్టపరంగా కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి విషయాల్లో దోషుల పట్ల ఏ మాత్రం ఉదాసీనంగా వ్యవహరించినా అమాయకులైన చాలా మంది కుటుంబాలు పతనమై పోతాయన్నారు. పరువుకు భయపడి ఆత్మహత్యలకు కూడా కొందరు పాల్పడే ప్రమాదం ఉందని, తక్షణం ఈ కేసులో దోషుల గుర్తింపు, అరెస్టలను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోసగాళ్ల వలలో చిక్కి ఇప్పటికే చాలామంది అమాయకులు మోసపోయారని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. నిందితులు ఎంత గొప్పవారైనా, ఏ స్థాయిలో ఉన్నా వదిలిపెట్టడం జరగరాదని ఆయన స్పష్టం చేశారు.

# హనీ ట్రాప్ ముఠా మోసాలను వెలికితీయాలి

- ముఠా వెనుక ఉన్న పోలీస్, రాజకీయ నాయకులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలి
- 27 న జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ధర్నా
- భారత కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు



మాట్లాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లాలో.. నగరంలో..ఎంతో మంది రిటైర్డ్ అధికారులు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు "హనీ ట్రాప్" వలపుల వలలో పడి కోట్లాది రూపాయలు నష్టపోయారని, నగరానికి చెందిన కొంతమంది అధికార (కూటమి) పార్టీకి చెందినవారు అమ్మాయిలను ఎరగా వేసి ఇలాంటి నీచమైననూతన సంస్కృతి తెరలేపారని, హనీ ట్రాప్ ముఠా" మోసాల వెనుక దాగివున్న అధికారులను, రాజకీయ నాయకులను వెలికితీయాలని భారత కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ... వలపుల ముఠాలకు అధికార పార్టీల అండదండలతో సహకరించిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఉదంతంలో దాగి ఉన్న కూటమి పార్టీ నాయకులను పార్టీల నుంచి బహిష్కరించాలన్నారు. నగరంలో కలకలం రేపిన హనీ ట్రాప్ వలపుల మఠాను భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)నగర సమితి తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గత 3రోజుల కిందట తెలుగుదేశం పార్టీకి చెందిన రాజేష్ నాయుడు, రంగమ్మ నాయుడు (చిన్ని), వైఎస్ఆర్సిపి రుద్రంపేట మాజీ ఉపసర్పంచ్ నరేంద్ర రెడ్డి, మల్లీశ్వరి అరెస్టుతో ముగిసిందనుకోవడం ఎంత వరకు సరికాదని, ముఠాలో దాగి బయటపడని నాయకులు, పోలీస్ అధికారులు ఎంత మంది దాగి ఉన్నారో... జిల్లా జడ్జి, ట్రైనీ పోలీస్ అధికారి విజయ్ ఆధ్వర్యంలో క్షుణ్ణంగా విచారణ చేసి ముఠాలో దాగి ఉన్న నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హనీ ట్రాప్ వలపుల వల కి వ్యతిరేకంగ (హనీ ట్రాప్) 27న (సోమవారం) జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద ధర్నా తలపెట్టినట్లు ఈ ధర్నా కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ నగర సహాయ కార్యదర్శి రమణయ్య, నాయకులు చాంద్ బాషా, అలిపిర పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఆర్థిక అంశాలు వెంటనే చెల్లించాలి

- ఫ్యాప్టో డిప్యూటీ సెక్రెటరీ జనరల్ నీలూరు రమణా రెడ్డి

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న ఫ్యాప్టో నేతలు

ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య మలిదశ పోరాటంలో భాగంగా 2026 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ నందు రాష్ట్ర స్థాయిలో రిలే నిరాహార దీక్షలు జరపాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. ప్రధాన డిమాండ్లు అయిన 12వ వేతన సవరణ సంఘాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలి, 30 మధ్యంతర భృతి ప్రకటించాలి, పంచాయితీ రాజ్ యాజమాన్యంలో పెండింగ్ లో వున్న కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలి, కలెక్టర్ పూల్ ద్వారా వెంటనే పోస్టింగ్స్ ఇవ్వాలి, ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యలు పరిష్కరించి విద్యాశాఖలో ఉన్న అసంబద్ధతను తొలగించాలి. 72, 73, 74 జీవోలు అమలు చేయాలి, సి.పి.ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి అన్నారు. డిమాండ్ల సాధనకై నేడు మొదటి రోజు నిరాహార దీక్ష విజయవంతమైంది. రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఫ్యాప్టో చైర్మన్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 ఏళ్ళు కావస్తున్నా ఇచ్చిన హామీలు నీటిపై రాతలు గానే వున్నాయని, మా డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురము జిల్లా ఫ్యాప్టో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాసనాల క్యాంపును సద్వినియోగం చేసుకోండి



యోగాసనాల క్యాంపుకు హాజరైన చిన్నారులు

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో**

నగరంలో నాలుగు చోట్ల రేపటి నుండి జూన్ 14వ తేదీ వరకు 50 రోజులపాటు యోగాసనా భారత్ సిలబస్ అనుసరించి పది సంవత్సరముల నుండి 18 సంవత్సరముల విద్యార్థిని విద్యార్థులకు యోగ సమ్మర్ క్యాంప్ నిర్వహించుచున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారిని మంజుల తెలిపారు. నగరంలో స్థానిక రెవెన్యూ కాలనీలో ఉన్న వివేకానంద భవన్‌లో 2026వ సంవత్సరం యోగాసన సమ్మర్ క్యాంప్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ రెడ్డి ఎం.దివాకర్ పరమేశ్వర్ రెడ్డి, గుర్రాజారావు తారక్ వదలకు సభ్యులందరూ పాల్గొన్నారు. సోమనాథ్ నగర్, రాంనగర్ సంగమేశ్వర నగర్ రామచంద్ర నగర్ ఈ నాలుగు ప్రాంతంలో రేపటి నుంచి ఉదయం ఒక గంట సేపు యోగాసన శిక్షణ శిబిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు అక్కడికి వెళ్లి సంప్రదించి యోగాలో చేరవచ్చునని, మరిన్ని వివరములకు 9963028694 నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు. డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ మంజులని యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి సన్మానించారు.

# బీసీ గళం పేరుతో వైసీపీ సరికొత్త నాటకం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

బీసీ గళం పేరుతో వైసీపీ సరికొత్త నాటకం ప్రవేశ పెడుతున్నారని ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న శనివారం అన్నారు. వడ్డే సిమెంటు పోలన్న మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు బీసీల బతుకులు మారాలి అని, ఉద్యోగాల భర్తీ చేస్తున్నారని కొనియాడారు. బీసీల రక్షణ కోసం బీసీల రక్షణ చట్టం తీసుకురావడం జరుగుతుందన్నారు. బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత పెంపు కోసం రిజర్వేషన్ శాతం పెంచడం ద్వారా బీసీలకు రాజ్యాంగ బద్ధంగా పదవులు దక్కుతాయని తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ ఈనెల నుండి అమలు చేయడం జరిగిందన్నారు. వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నంతకాలం బీసీలను ఆర్థికంగా బలోపేతం కాకుండా అడ్డుకోవడం జరిగిందని ఆరోపించారు. బీసీల భూములు లాక్కొని దౌర్జన్యం చేసి అధికారం దూరం అవ్వడంతో నేడు బీసీ గళం పేరుతో నాటకాలు ఆపాలని హెచ్చరించారు.

# దళారులు, మధ్యవర్థులను నమ్మి మోసపోవద్దు

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

దివ్యాంగుల సహాయ పరికరాల మంజూరు ప్రక్రియలో అవినీతికి, సిఫార్సులకు తావు లేదని దళారులు, మధ్యవర్థులను నమ్మి మోసపోవద్దని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ జి.అర్చన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎవరైనా మీ వద్ద నుంచి అక్రమ డబ్బు ఆశించినా లేదా మిమ్మల్ని ఇబ్బంది పెట్టినా వెంటనే పోలీసు అధికారులకు లేదా ఉన్నతాధికారులకు లేదా ఎసిబికి ఫిర్యాదు చేయాలన్నారు.

# మచ్చా దత్తా రెడ్డిని రిటైన్ చేసుకున్న తుంగభద్ర వారియర్స్ జట్టు

- ఏపీఎల్ వేదికపై బ్యాటుతో మళ్లీ మెరిసేందుకు సిద్ధమవుతున్న మచ్చా దత్తా రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త బ్యూరో**



మచ్చా దత్తా రెడ్డి

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం మంగళగిరి కడప పట్టణాల్లో జూన్ నెలలో నిర్వహించనున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్‌కు ముందు జరుగుతున్న రిటెన్షన్ ప్రక్రియలో తుంగభద్ర వారియర్స్ జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. గత ఏడాది విజేత జట్టు తుంగభద్ర వారియర్స్ యాజమాన్యం కొంతమంది క్రికెటర్లను రీటైన్ చేసుకుంది. గత ఏడాది తుంగభద్ర వారియర్స్ జట్టు విజేతగా నిలిచేందుకు వికెట్ కీపింగ్ బ్యాటింగ్లో అద్భుతంగా రాణించి గెలుపులో కీలక పాత్ర పోషించిన అనంతపురం జిల్లాకు చెందినజట్టు నమ్మకమైన ఓపెనింగ్ బ్యాటర్, అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్ మచ్చా దత్తా రెడ్డిని 2026 క్రికెట్ సీజన్‌కు వచ్చే సీజన్‌కు కూడా రిటైన్ చేసుకుంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ గవర్నింగ్ బాడీకు ఈ విషయాన్ని తెలియజేస్తూ తుంగభద్ర వారియర్స్ జట్టు యజమాన్యం లేఖ రాసింది. ఈ నిర్ణయంతో వారియర్స్ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపైంది. రేపు ఆదివారం 26 ఉదయం విశాఖపట్నంలో ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ క్రికెటర్ల వేలంపాట జరగనుంది. ముందుగా ప్రతి జట్టు 5 మంది క్రికెటర్లను రీటైన్ చేసుకునే అవకాశాన్ని ఆంధ్ర క్రికెట్ సంఘం కల్పించింది. అందులో గత ఏడాది ఆడిన వారిలో మచ్చా దత్త రెడ్డి జ్ఞానేశ్వర్ రోహిత్ సౌరబ్ కుమార్ దీపక్‌లను ఐదు మంది క్రికెటర్లనురిటైన్ చేసుకుంటూ తుంగభద్ర వారియర్స్ జట్టు యాజమాన్యంఆంధ్ర క్రికెట్ సంఘానికి లేఖ రాసింది

**సీనియర్స్ క్రికెట్అంతర్ జిల్లాల వేదికపై సత్తా :**

క్రికెట్ ప్రేమికులకు సుపరిచితుడైన మచ్చా దత్తా రెడ్డి తన సమర్థతను ఇప్పటికే అంతర్జిల్లా సీనియర్ క్రికెట్ వేదికపై నిరూపించుకున్నారు. ఇటీవల కడపలో జరిగిన వన్డే టోర్నమెంట్‌లో 4 మ్యాచ్‌లలో 187 పరుగులు, టీ20 పోటీల్లో 4 మ్యాచ్‌లలో 105 పరుగులు చేసి అనంతపురం జట్టు విజయానికి వెన్నెముకగా నిలిచారు. ఓపెనింగ్ బ్యాటర్‌గా, వికెట్ కీపర్‌గా ఆయన ప్రదర్శించిన రెండు పాత్రల సమన్వయం జట్టు తుంగభద్ర వారియర్స్ జట్టు మేనేజ్‌మెంట్‌ను ఆకట్టుకుంది.

**సీజన్‌పై పెరిగిన అంచనాలు :**

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఏపీఎల్ ఐదవ సీజన్ త్వరలో మంగళగిరి విశాఖపట్నం కడప పట్టణాల్లో ప్రారంభం కానున్నదిమచ్చా దత్తా రెడ్డి రిటెన్షన్ నేపథ్యంలో వారియర్స్ శిబిరంలో మరింత ఉత్సాహం నెలకొంది. అంతర్జాతీయ నాణ్యమైన స్థాయి ప్రదర్శన చేయగల ఓపెనర్, నమ్మకమైన వికెట్ కీపర్ జట్టులో కొనసాగడం ఈ సీజన్‌లో తుంగభద్ర వారియర్స్ అవకాశాలను మరింత బలపరుస్తుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఏపీఎల్ వేదికపై మచ్చా దత్తా రెడ్డి బ్యాటు మళ్ళీ మెరిసేందుకు సిద్ధమైందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడిగా చేపల హరి

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

జిల్లా బెస్త సేవా సంఘం కమిటీ అధ్యక్షుడిగా చేపలహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం కమిటీ సభ్యుల సమావేశం ఆదర్శనగర్‌లోని గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో బెస్త సంఘం గౌరవ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, ఎంజిటి చంద్రబాబు అధ్యక్షతన జరిగింది. అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం కమిటీ మూడున్నర సంవత్సరాల కాలం పూర్తయిన సందర్భంగా పాత కమిటీని, నియోజకవర్గాల కమిటీలను పూర్తిగా రద్దు చేసినట్లు కమిటీ పేర్కొంది. నూతన కమిటీని ఈనెల 27వ తేదీన అనంతపురం గంగపుత్ర కమ్యూనిటీ హాల్‌లో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. బెస్త సేవా సంఘం నూతన జిల్లా అధ్యక్షుడిగా చేపల హరిని ఎన్నుకున్నారు. తనకు అవకాశం కల్పించిన బెస్త సంఘం కమిటీకి, పెద్దలకు చేపల హరి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు బాధ్యతాయుతంగా పని చేస్తానని చేపల హరి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలోని కమిటీ సభ్యులు, బెస్త సోదర సోదరీమణులు, బెస్ట్ కార్పొరేషన్ డైరెక్టర్లు పవన్ కుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ2025 అర్హులకు అన్యాయం

- బాధితులు అంజనప్ప, ప్రభావతి

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

2025 మెగా డీఎస్సీలో వికలాంగుల కోటాలో అర్హులను కాదని జిల్లా విద్యాశాఖలో అనర్హులకు ఉద్యోగం కట్టబెట్టారని బాధితులు ఓడిసి మండలానికి చెందిన అంధుడైన అంజనప్ప, గుంతకల్లు మండలానికి చెందిన ప్రభావతి మీడియాతో వాపోయారు. గతంలో పనిచేసిన డీఈఓ, ఆర్ జెడి ఏ మాత్రం అర్హతలేని శివలింగమ్మతో చేతులు కలిపి ముడుపులు దండుకుని తమకు తీరని అన్యాయం చేశారని బాధితులు మీడియా వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. వికలాంగుల జాబితాలో అంధుడైన అంజినప్ప 40 శాతం ఉన్నప్పటికీ ప్రభావతి బీసీ ఏ కోటాలో అర్హత సాధించినప్పటికీ శివలింగమ్మను స్థానికంగా అనంతపురంలో వైద్య పరీక్షలు చేయించకుండా కడప జిల్లాలో వైద్య పరీక్షలు నిర్వహించి లోపాయికారి ఒప్పందంతో ఉద్యోగం కట్టబెట్టి తమను నిండా ముంచారని బాధితులు ఆరోపించారు. డీఎస్సీలో జరిగిన అన్యాయంపై ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, సంబంధిత శాఖ మంత్రులు అందరికీ దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని తమకు న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం చేపడతామని బాధితులు స్పష్టం చేశారు.

# అంతర్రాష్ట్ర గంజాయి విక్రేతను అరెస్ట్ చేసిన కూడేరు పోలీసులు

**కూడేరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త**

కూడేరు సీఐ రాజు ఆధ్వర్యంలో పోలీసుల చురుకైన చర్యలతో అంతర్రాష్ట్ర గంజాయి రవాణా వ్యవహారం బయటపడింది. పట్టుబడ్డ వ్యక్తి యొక్క వివరాలను సిఐ రాజు శనివారం మీడియాకు విడుదల చేశారు .తాడిపత్రికి చెందిన గట్టు శివదత్త అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి భారీ మొత్తంలో గంజాయి, కారు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. శివదత్త చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి వ్యాపారంలోకి అడుగుపెట్టాడు.కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పరిచయాలున్న వారికి అధిక ధరలకు విక్రయిస్తూ డబ్బులు సంపాదించేవాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు. నిర్దిష్ట సమాచారంతో కూడేరు పరిధిలోని శివారెడ్డి గార్డెన్ సమీపంలో పోలీసులు ఉచ్చుపన్నగా 24వ తేది సాయంత్రం శివదత్తను పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి సుమారు ఒకటిన్నర కిలోల గంజాయి,పదిహేనులక్షల విలువైన కారు, తొంభై ఐదు వేల విలువ చేసే మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వాటి మొత్తం విలువ పదహారు లక్షల ముప్పై వేల రూపాయలు గా అంచనా వేశారు. ఈ ఘటనపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామన్నారు. కూడేరు మండలంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా పేకాట,జూదం నిర్వహించడంపై కూడేరు సీఐ రాజు కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.

# వేసవి సెలవుల షెడ్యూల్స్‌ను కచ్చితంగా పాటించాలి

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రైవేట్ పాఠశాలలు వేసవి సెలవులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ విద్యార్థులపై అకడమిక్ ఒత్తిడి పెంచుతున్నట్లు తెలియవచ్చిందని ఈ నేపథ్యంలో ప్రైవేట్, ఎయిడెడ్ వారు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు అమలులో ఉంటాయి. కావున ఇది గమనించాలని జిల్లా విద్యాశాఖ అధికారి హెచ్చరించారు. ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు ప్రైవేట్ పాఠశాలలు ఎక్కడైనా సెలవుల సమయంలో పాఠశాలల నిర్వహణ చేస్తే వారిపై ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# న్యాయ సేవలు అందించేందుకు వాహనం



వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి

**అనంతపురం క్రైమ్ ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, అమరావతి వారు అనంతపురము జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు గ్రామగ్రామాన న్యాయ సేవలు అందించడానికి వాహనం ఇవ్వడం జరిగింది. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో వాహనాన్ని చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా జడ్జి ఈ.భీమా రావు ప్రారంభించారు.. ఈ కార్య క్రమములో జిల్లా అదనపు న్యాయ మూర్తులు సత్యవాణి, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# మలేరియాను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం

- ఎద్దులపల్లి పిహెచ్‌సి సూపర్‌వైజర్లు శ్రీరామ్‌రెడ్డి, సుధాకర్
- పామిడిలో ఆరోగ్య, ఆశా కార్యకర్తల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

**పామిడి ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

మలేరియాను నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం అని అందువల్ల ప్రతిఒక్కరూ మలేరియాను అంతం చేసే దిశగా కృషి చేయాలని ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్లు శ్రీరామ్‌రెడ్డి, సుధారకర్ పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఓబులు ఆదేశాల మేరకు ఎద్దులపల్లి పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం 'ఇప్పుడు మనం సాదించగలం.. ఇప్పుడు మనం తప్పకుండా సాధించాలి' అన్న నినాదంతో శనివారం ఆరోగ్య, ఆశా కార్యకర్తలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీని చేపట్టి మానవహారాన్ని నిర్వహించారు. మలేరియా అనేది దోమ కాటు కారణంగా వ్యాప్తి చెందే వ్యాధి అని దోమలు వృద్ధి చెందకుండా దోమ కాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ప్రతిరోజూ డ్రైడేగా పాటించాలని కోరారు. పడుకునేటప్పుడు దోమతెరలను తప్పనిసరిగా వాడాలని పిల్లలకు కాళ్ళు చేతులు నిండుగా ఉండే దుస్తులను వేయాలన్నారు. 2030 నాటికి మలేరియా నిర్మూలనకు మనందరి కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్‌లు బాపూజీనాయక్, జబీవుల్లా, రవికుమార్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపల్లి సిద్ధారెడ్డి సతీమణి ఆశ్వర్థమ్మ మృతి



నివాళులు అర్పిస్తున్న పట్టు, రైతు సంఘం నేతలు



అశ్వర్థమ్మ (ఫైల్‌ఫోటో)

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

హిందూపురం మండలం చలివెందుల పంచాయితీ రాచపల్లి గ్రామానికి చెందిన పట్టు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.సిద్ధారెడ్డి సతీమణి ఆశ్వర్థమ్మ బెంగళూరు నందు గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. స్వగ్రామం రాచపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం అంత్యక్రియలుకు మాజీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూల పెద్దిరెడ్డి, సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, తూమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు చౌలూరు సిఐ.రవికుమార్, ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు ధనాపురం వెంకటరామిరెడ్డి, కొండూరు బ్రహ్మానంద రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు హరి, అనంతపురం రైతు సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు కదిరప్ప, ఆదినారాయణ, రెడ్డప్పరెడ్డి తదితరులు ఆశ్వర్థమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. తన భర్త రైతుల కోసం పోరాడుతున్న సిద్ధారెడ్డికి చెదోడు వాదోడుగా ఉంటూ రైతుల పోరాటాలకు వెన్నుదన్నుగా ఆశ్వర్థమ్మ నిలిచారాని పలువురు ఆమె సేవలను కొనియాడారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

**యల్లనూరు, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మండలంలోని తిమ్మంపల్లి హెల్త్ సెంటర్‌లో శనివారం డాక్టర్లు సాయినాగశ్రీ, డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మలేరియా నిర్మూలన కొరకు ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు అర్చక సముదాయ భవనం, పాకశాల మండపం ప్రారంభం

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి సన్నిదానం ఆవరణలో జిల్లా దేవస్థాన నిధులతో నూతనంగా నిర్మించిన అర్చక సముదాయ భవనం, మహా మండపం, పాకశాల మండపాన్ని ఆదివారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు అర్చక సముదాయ భవనంతో పాటు మహా మండపం, పాకశాల మండపాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# బీసీ గళం" ను విజయవంతం చేద్దాం

- బీసీ గళం" సభాస్థలిని పరిశీలించిన వైయస్సార్ సీపీ నేతలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నేతలు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముఖ్య నేతలు

**అనంతపురం సిటీ ఏప్రిల్ 25,ప్రభాత వార్త**

కూటమి ప్రభుత్వం బీసీల పట్ల చేపడుతున్న నిర్లక్ష్యం, నిరంకుశ ధోరణిని నిరసిస్తూ వైయస్సార్ సీపీ బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం చేపడుతున్న బీసీ గళం బహిరంగ సభను జయప్రదం చేద్దామని నేతలు పిలుపునిచ్చారు.నగరంలోని లలిత కళా పరిషత్ లో జరగనున్న సమావేశ ఏర్పాట్లను శనివారం వైసీపీజిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, రమేష్ యాదవ్, భరత్, బీసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, వైయస్సార్ సీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీ ల పట్ల చేస్తున్న నిరంకుశ ధోరణికి నిరసనగా చేపడుతున్న "బీసీ గళం" సభకు రాయలసీమ జోనల్ నలుమూలల నుండి పెద్దఎత్తున ప్రజలు, నాయకులు, మేధావులు హాజరై బీసీ ల గళం విప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు మీసాల రంగన్న, పుల్లన్న, రిలాక్స్ నాగరాజు, దేవేంద్ర, సగర నవీన్, అమర్నాథ్, కిరణ్, అంజి, వినీత్, వంశీ గణేష్, సంపంగి గోవర్ధన్, చంద్ర, బెస్త వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సజ్జలదిన్నెలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



అవగాహన కల్పిస్తున్న అధికారులు

**తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో తలారి ఓబులమ్మ పొలంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి, ఏపీసీఎంఎఫ్ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం సాగుపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ పీఎండీఎస్ పద్ధతిలో రుతుపవనాలకు ముందు మినుము, పెసర, చిక్కుడు, నువ్వులు, ఆముదం, వేరుశనగ, ధనియాలు, మెంతులు, ఆవాలు, రాగులు, మొక్కజొన్న, కొర్రలు, సాములు, జిలిగా, జనుము, పిల్లి పెసర వంటి 20 నుంచి 30 రకాల విత్తనాలను చల్లుకోవాలన్నారు. సంవత్సరం పొడవునా నేలను కప్పి ఉంచడమే ఈ పద్ధతి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇలా చేయడం వల్ల భూమిలో కర్బన శాతం కోల్పోకుండా ఉంటుందని, వివిధ రకాల మొక్కల వేర్ల వల్ల భూమి గుల్లబారి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. గడ్డి సమస్య తగ్గడంతో పాటు భూసారం, మిత్ర పురుగుల శాతం కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు తలారి ఓబులమ్మ, ఆర్బీకే సిబ్బంది, ఏపీసీఎంఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రంగనాథునికి తులసి దళార్చన

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**



రంగనాథస్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి మండలం ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి శనివారం తులసి దళార్చన నిర్వహించారు. ఉదయం అర్చకులు సుబ్బారావు, రంగనాథశర్మ, ఇంద్ర కుమార్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన ఆంజనేయస్వామి, షిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఓగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, సిబ్బంది కాశీ, భక్తులు పాల్గొన్నారు.

# పొగాకు నియంత్రణపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త**

యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగ్, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త శ్రీరాములు పాల్గొని పొగాకు వాడకం వల్ల కలిగే క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల వ్యాధుల గురించి వివరించారు. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగరాదని, మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మరాదని తెలియజేశారు. అనంతరం డాక్టర్ పరమేశ్వర్ మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ నోరు, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను 100 శాతం నయం చేయవచ్చన్నారు. అనుమానితులను వెంటనే జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేస్తామన్నారు. పొగాకు రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని, పొగాకు అలవాటు ఉన్నవారు మానేసి ఆరోగ్యకర జీవితం గడపాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పరమేశ్వర్, డాక్టర్ సాయిసుశాంత్, జిల్లా పొగాకు నియంత్రణ సామాజిక కార్యకర్త బి.శ్రీరాములు, సిహెచ్ఒ, సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పలువురికి క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు.

04ATP13_04ATP13.qxd 25-04-2026 PM 10:41 Page 1



# రూరల్ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదు.

### తాగునీటి సమస్యపై అధికారుల సమావేశం లో ఎమ్మెల్యే సునీత


అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

**అనంతపురం రూరల్,ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** అనంతపురం రూరల్ మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీతఆదేశించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో తాగునీటి సమస్యలపై ఆమె అధికారులతోసమావేశంనిర్వహించారు. ఈసమా వేశంలో సత్యసాయి నీటిసరఫరా సూపరింటెండెంట్ ఇంజనీరు ప్రభాకర్‌రావు, ఏఈచౌదరి, ఆర్.డబ్ల్యూఎస్ డీఈ శ్రీధర్, ఏఈహరికుమార్, ఎంపీడీఓదివాకర్, డిప్యూటీ ఎంపీడీఓ వెంకటనాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతపురం రూరల్ మండలంలోని గ్రామాలు, నగరం చుట్టూ విస్తరించి ఉన్న శివారు కాలనీలలో నెలకొన్న త్రాగునీటి సమస్యల గురించి ప్రధానంగా చర్చించారు. రూరల్ మండలంలో జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తాగునీరు అందించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల తాగునీటి సమస్య కనిపిస్తోందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ వద్ద ఉన్న శ్రీ సత్యసాయి 25 ఎం.ఎల్.డి ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి కొత్తగా జల జీవన్ మిషన్ పథకం కింద 10ఎం.ఎల్.డి నీటిని సంపుకు ఇవ్వాల్సినఅవసరం ఉందన్నారు. సత్యసాయి నీటిసరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఇందుకు అంగీకరించారు. అనంతపురము రూరల్ మండలంలోని గ్రామాలలో త్రాగు నీటి సమస్య గురించి చర్చించారు. ముఖ్యంగా పాపంపేట, కక్కలపల్లి కాలనీ, అక్కంపల్లి గ్రామాల్లోతాగునీటి సమస్య ఎక్కువగా ఉందని.. ఈ సమస్య తీర్చడానికి ఆలమూరు చెరువు క్రింద బోర్ వెల్స్ మరియు పైపు లైను ఏర్పాటు చేసేందుకు అంచనాలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. జల జీవన్ మిషన్ 2 క్రింద పనులు వెంటనే చేపట్టి, ఆయా గ్రామాల్లో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ తాగునీటి సమస్య ఉందని తెలిసినా వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెంచాం: ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు


వినతలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

**రాయదుర్గం ఏప్రిల్ 25 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ఖిప్రజా దర్బార్ఖి నిర్వహించి, ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పారదర్శకతతో కూడిన సత్వర పరిష్కారాలను అందిస్తున్నామన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అధికారుల్లో బాధ్యతను పెంచామన్నారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామన్నారు. పెన్షన్ల గురించి విన్నవించిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం త్వరలోనే కొత్త పెన్షన్లను మంజూరు చేయనుందని వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు కురుబ హనుమంతు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, కొండాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు జాగాలో మట్టి వేస్తే చర్యలు తప్పవ్...!

### హెచ్చరించిన నీటిపారుదల శాఖ అధికారి


చెరువు జాగాలో వేసిన మట్టికుప్పలు


చెరువు స్థలాన్ని కబ్జా చేయకుండా ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 25, : ప్రభాతవార్త** ధర్మవరం చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి వేస్తున్న వారిని నీటిపారుదల శాఖ డిఈ గురు ప్రసాద్ శనివారం అడ్డుకున్నారు. షిరిడి సాయిబాబా ఆలయ సమీపాన ఓ టీ కేఫ్ వద్ద ఖాళీగా ఉన్న చెరువు స్థలములో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి ఖాళీ జాగాలో వేస్తున్నారని విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ డి ఈ గురు ప్రసాద్ మట్టి వేయకుండా అడ్డుకున్నారు. మట్టితో వచ్చిన ట్రాక్టర్లను వెనక్కి పంపారు. ఇలాగే చెరువు స్థలంలో మట్టి వేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవుని ఆయన హెచ్చరించారు. చెరువు స్థలాల్లో మట్టి వేస్తే ఆ ట్రాక్టర్ల యజమానులకు అధిక మొత్తములో జరిమానా విధిస్తామని, అలాగే యంత్రాలను సీజ్ చేస్తామని యజమానులకు హెచ్చరించారు. అదేవిధంగా స్పందన ఆసుపత్రి ముందు చెరువు స్థలములో ఎర్రమట్టి వేయకుండా నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులు నాటించారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం చెరువును ధర్మవరం,రెవెన్యూ గ్రామ పరిధిలోనే సర్వేనెంబర్ 661.1,587.528.556. 538.564. 652.558. 654,646 నందు ధర్మవరం చెరువు 1741,36 ఎకరాలు విస్తీర్ణముతో ఉన్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు లెక్కలు చెబుతున్నాయి. కానీ ప్రస్తుతం చెరువు అక్రమనకు గురి కావడం వల్ల ప్రతి ఏటా చెరువు విస్తీర్ణం తరిగిపోతుంది... ముందు మట్టి వేస్తారు... తర్వాత కబ్జా చేస్తారు.. పరపతి ఉన్న నాయకులు ముందుగా చెరువు అంచున ఖాళీ జాగాలు మట్టి కుప్పలు వేస్తారు. అనంతరం పలుకుబడితో ఆ స్థలాన్ని కబ్జా చేసి అక్రమించుకుంటారు. ఆ శాఖ అధికారులు కబ్జాను ఆపేందుకు వెళితే నాయకులు ఒత్తులతో ఆగిపోవలసిన దుస్థితి నెలకొంది. ఇలా చేయడం వల్ల ఆనాడు రాయలవారు కలలుగన్న నీటి నిలువ కేంద్రాలు మాయం అవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


మట్టి ట్రాక్టర్లను అడ్డుకుంటున్న ఇరిగేషన్ డిఈ

# ప్రహరీ గోడ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం

### - భూమి పూజ కార్యక్రమం ఎమ్మెల్యే కందికుంట


భూమి పూజ చేస్తున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** స్థానిక ఏరియాప్రభుత్వ ఆసుపత్రి లో ప్రహరీగోడ, సిసిరోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కంది కుంట వెంకటసాద్ పేర్కొన్నారు. శనివారం ఏరియా ప్రభుత్వ ఆసు పత్రిలో ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులనుండి ప్రహరీ గోడ, సిసి రోడ్డు యుద్ధ ప్రాతిపది కన పూర్తి చేస్తామన్నారు. ఆసుపత్రి కమిటీ సమావేశంలో ఏ నిర్ణయం తీసుకున్న వెనువెంటనే అమలు చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తేనే ఈ ప్రభుత్వానికైనా మంచి పేరు వస్తుందని బలంగా నమ్ముతామన్నారు. రోగులకు ఆసుపత్రిలో వడ్డించే భోజనం విషయంలో కూడా చర్చించడం జరిగిందని, తమకు ప్రజల కంటే గొప్ప ఏమీ లేదన్నారు. ప్రజలకు మంచి చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన విధానం అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగానే ఇక్కడ కూడా పరిపాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద మిషన్ రాష్ట్ర డైరెక్టర్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి పర్వీన్ భాను, వైద్యశాల సూపర్డెంట్ డా.హుస్సేన్, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు రెడ్డి భాషా, లక్ష్మణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు బాధ్యతాయుతంగా పనిచేస్తే అభివృద్ధి వేగవంతమవుతుంది

### - ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధి వేగవంతం కావాలంటే అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక నివాసంలో శనివారం యాడికి మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాడికి మండలంలో అన్ని గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు, ప్రజలకు సంబంధించిన సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్య, రోడ్లు, విద్యుత్, పారిశుద్ధ్య అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామంలో శుభ్రత, మౌలిక వసతులు మెరుగుపరచాలని సూచించారు. ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా అధికారులు సమర్థవంతంగా పని చేయాలన్నారు. అభివృద్ధిలో ఎక్కడా ఆలస్యం ఉండకూడదని, ప్రజల సంక్షేమమే ముఖ్యమని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేయాలన్నారు. మండల అభివృద్ధి కోసం అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

# రానున్నది డిజిటల్ యుగం నూతన చట్టాలపై పూర్తి పట్టు సాధించాలి

### పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్



సమావేశంలో మాట్లాడుతున్న పెనుకొండ సివిల్ జడ్జి వాసుదేవ్

**పుట్టపర్తి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త** భవిష్యత్తులో రానున్నది డిజిటల్ యుగమని, ప్రతి అధికారి కొత్త చట్టాలపై మరింత పట్టు సాధించాలని పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ తెలిపారు. శనివారం పుట్టపర్తిలోని సాయి ఆరామంలో పోలీస్ అధికారులకు నూతన చట్టాలలో వచ్చిన మార్పులు, డిజిటల్ సాక్ష్యాధారాల సేకరణ, చట్టపరమైన విధానాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పెనుకొండ సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్, పుట్టపర్తి జడ్జి ముజీబ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అంకిత హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి వాసుదేవన్ మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్), భారతీయ సాక్ష్యాధార చట్టం (బిఎస్ఏ) వంటి నూతన చట్టాలలో వచ్చిన మార్పులు, ముఖ్యాంశాలను వివరించారు. పాత చట్టాలు, కొత్త చట్టాల మధ్య ఉన్న తేడాలు, విచారణ విధానంలో వచ్చినమార్పులు, నేరపరిశోధనలో పాటించాల్సిన నూతనవిధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా సర్చ్, సీజర్, సాక్ష్యాధారాల సేకరణలో పోలీసులు ఎలా వ్యవహరించాలి, ఎలాంటి చట్టపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను విపులంగా వివరించారు. డిజిటల్ ఎవిడెన్స్, ఆడియో, వీడియో, ఫోటోగ్రఫీ ఆధారాలు వంటి ఆధునిక సాక్ష్యాధారాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, వాటిని చట్టబద్ధంగా సేకరించడం, భద్రపరచడం, కోర్టులో సమర్పించడం వంటి అంశాలపై ప్రత్యేక సూచనలు చేశారు. సాంకేతిక ఆధారాల వినియోగం ద్వారా నేరాల దర్యాప్తు మరింత పటిష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, కొత్త చట్టాల అమలులో ప్రతి పోలీస్‌అధికారి పూర్తి అవగాహనతో పనిచేయాలని, ప్రతి కేసు దర్యాప్తులో నాణ్యత పెరగాలని సూచించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నరసింగప్ప, శివన్నారాయణ స్వామి, కె.వి. మహేష్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బీ సీఐ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ, డీటీఆర్‌బీ సీఐలు నరేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, సీఐలు, ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


హాజరైన పోలీసు అధికారులు

# తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

### - కరువు నివారణకు ప్రత్యేక ప్రార్థనలు


తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు


శ్రీ వెంగమాంబ సత్రంలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, మిత్రులు

**కళ్యాణదుర్గం, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజలు, రైతులు కరువు సమస్యల నుండి విముక్తి పొంది సుభిక్షంగా జీవించాలని కోరుతూ ఎమ్మెల్యే సురేంద్రబాబు తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శనివారం జరిగిన ఈ దర్శనంలో ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, దేవినేని వెంకటేష్, మహీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీవారి ఆశీర్వాదాలను అందజేశారు. అనంతరం శ్రీ వెంగమాంబ సత్రంలో అన్నప్రసాదం స్వీకరించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మరియు వారి మిత్రబృందాన్ని ఆలయ అర్చకులు సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తాడిపత్రిలో పెట్రోల్ బంకుల్లో డిజిల్, పెట్రోల్ నో స్టాక్

### -ఇబ్బందుల్లో వాహనాదారులు


పెట్రోల్ కోసం క్యూలో నిల్చున్న వాహనదారులు


పెట్రోల్ బంకులో నో స్టాక్ బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త** తాడిపత్రిలో ఉన్న పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ లేవని నోస్టాక్ బోర్డులు ఏర్పాటు చేశారు. కొన్ని పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ మాత్రమే లభ్యమవుతుండడంతో వాహనదారులు క్యూ కడుతున్నారు. ఆయా పెట్రోల్ బంకుల నిర్వాహకులు అందరికీ పెట్రోలు ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఒక్కొక్కరికి కేవలం 200 రూపాయల వరకు మాత్రమే పెట్రోల్‌ను వాహనదారులకు విక్రయిస్తున్నారు. డీజిల్ లభ్యత పూర్తిగా లేకపోవడంతో ఆటోలు, లారీలు, టిప్పర్లు తదితర డీజల్‌వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. డీజిల్‌కొరతకు ఆయాకంపెనీల యాజమాన్యాలే కారణమని పెట్రోల్ బంకుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్ కంపెనీల యాజమాన్యం నేరుగా కార్పొరేట్ కంపెనీలకు 40శాతం డీజిల్ సరఫరా చేస్తోంది. పెట్రోల్ బంకుల్లో డీజిల్ పట్టుకుంటే ధర తక్కువగా ఉండడంతో ఆయా వాహనదారులు ఎక్కువగా పెట్రోల్ బంకుల్లో నింపుకుంటున్నారు. కార్పొరేట్ సంస్థల కస్టమర్లు వారికి నేరుగా విక్రయించే డీజిల్ ధర ఎక్కువగా ఉండటంతో స్థానికంగా ఉన్న పెట్రోల్ బంకుల్లో డీజిల్ నింపుకుంటున్నారు. తమకు కార్పొరేట్ సంస్థల వారు డీజిల్ విక్రయాలు జరపడం లేదని దానికి కారణం స్థానికంగా ఉన్న పెట్రోల్ పంపులు యాజమాన్యాల కారణమని అయా కంపెనీల వారు కృత్రిమ కొరత సృష్టించడంతో లభ్యత లేకపోవడంతో స్థానికంగా వాహనాలు నడిపేవారు, పెట్రోల్ బంకుల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు డీజిల్ నింపుకొని ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించేవారు అవస్థలు వర్ణనాతీతం. డీజిల్ కృత్రిమ కొరత వల్ల ప్రజా రవాణా, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయే అవకాశం ఉండడంతో ప్రభుత్వం ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే హిందూస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కంపెనీలతో మాట్లాడి డీజిల్, పెట్రోల్ సకాలంలో పెట్రోల్ బంకులకు వచ్చే విధంగా చూడాలని ప్రజలు, పెట్రోల్ పంపుల యజమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లక్ష్మినరసింహుని పాద పావనం పెన్నహోబిళం..!!


ప్రధాన ఆలయం ముందుగల విజయ, దీప స్తంభాలు


మరమ్మతులు పూర్తీ చేయించిన పాత రథం (ఫైల్)

**మొదటిపేజీ తరువాయి...** ఆదేశించినట్లు చెబుతారు. లక్ష్మినృసింహస్వామి ఆలయపాలనకు పెన్నహోబిళ శ్రోత్రియ గ్రామము దానముగా ఇచ్చినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ఉదిరిపికొండ ప్రాంత రాజప్రతినిధి ఆలయ నిర్మాణం గావించి ఏకశిలగల ద్వీపస్థంబముతో పాటు రాజుగారి గుర్తుగా ఏకశిల విజయస్తంభంను క్షేత్రము నందు ప్రతిష్టించారు. దాదాపు 45 అడుగులపైబడి ఎత్తుగల రెండు శిలలు ఈ క్షేత్రంలో కనిపిస్తాయి. ఈ క్షేత్రంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి, లక్ష్మిదేవి అమ్మవారి స్వయంభువులు. ఈ క్షేత్రము పెన్నానది సమీపమున వెలసి యుండుట, స్వామివారి పాదముద్రిక క్రింది భాగమున బిళం ఉండుటచేత ఈ క్షేత్రం పెన్నహోబిళం అని పిలువబడుతోంది. క్రింది భాగమున అమ్మవారి ఆలయంలో గత 30 సంవత్సరాల నుండి పుట్ట అక్కడ వెలసిన శిలఎత్తుగా పెరుగుచుండటం విశేషం.

**బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు:**

బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. కొత్త రథం తయారీ ఆగిపోయిన క్రమంలో పాత రథానికి పూర్తీ స్థాయిలో మరమ్మతులు చేయించి సిద్ధం చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగునీరు, నీడ, వసతి, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా మే 4న జరిగే గరుడ వాహనోత్సవం, కళ్యాణోత్సవం, 6న జరిగే బ్రహ్మరథోత్సవాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో అన్ని శాఖలను సమన్వయం చేసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవాలను తిలకించి సురక్షితంగా తిరిగి వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు.



**పాత రథానికే పూర్తీ అయిన మరమ్మతులు:**

కాగా కొత్త రథం తయారీ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోగా ఈ ఏడాది కూడా పాత రథంతోనే రథోత్సవం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. పాత రదజానికి ఇటీవలే మరమ్మతులు పూర్తీ చేసి మే 6న బ్రహ్మ రథోత్సవం నిర్వహించడానికి సిద్ధం చేశారు. ఈనెల 27న రథానికి ట్రయల్ రన్ నిర్వహించనుండగా ఆర్అండ్‌బీ శాఖ అధికారులు ఫిట్‌నెట్ సర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంది.

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పుట్టపర్తి(కల్చరల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త** సత్యసాయియి జిల్లాకేంద్రమైన పుట్టపర్తినగర పంచాయతీపరిధిలోని ప్రశాంతిగ్రామం9వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ సచివాలయంలోని వివిధ రికార్డులను, హాజరు పట్టికలను పరిశీలించారు. సచివాలయసిబ్బంది విధినిర్వహణ తీరుపైఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత కాలపరిమితిలో అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన సచివాలయవ్యవస్థ లక్ష్యం నెరవేరేలా ప్రతిఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. సచివాలయానికివచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి వినతులపై సానుకూలంగా స్పందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

